**F.No.1/ICOP/ROB(HYD)/2020-21**
Government of India
Ministry of Information and Broadcasting
Regional Outreach Bureau
Hyderabad
*****

Phone: 040-24657960
Fax: 040-24736645
e-Mail: ro.hyderabad.dfp@nic.in
dfphyderabad@hotmail.com

KendriyaSadan, (Ground Floor),
Sultan Bazar, Koti, Hyderabad-95.
Dated: 02nd November, 2020.

**To**
**The Director General,**
**BOC, New Delhi.**

**Sub: Details of programmes activities conducted by ROBs on EBSB during September & October, 2020 – Reg.,**

**- - o 0 o - -**

Sir,


Kindly find below a brief report on programme activities conducted by ROB, Telangana on Ek Bharath Shrestha Bharat during September and October, 2020:-

| Sr. | Date of progs. | Type of Prog. | Venue of prog. (in district) | Brief description of prog. | No. of Programs | Duration of Programme |
|---|---|---|---|---|---|---|
| 1. | 29.10.2020 | Webinar on EBSB – Festival of the states. Jointly organized by ROB/PIB Chandigarh & Hyderabad | Hyderabad, Nalgonda, Nizamabad, Warangal | Key speakers:-<br>1. Shri Mamidi Hari Krishna, Director, Dept., of Culture, Govt. of Telangana.<br>2. Dr Jagbir Rathee, Director, Youth Welfare, Maharshi Dayanand University, Rohtak.<br>3. Dr Harvinder Rana, Cultural Supervisor, Dept., of Youth & Cultural Affairs, Kurukshetra University. | 01 | Two and half hours |
| 2. | 29.10.2020 | Webinar | -do- | Rashtriya Ekta Diwas on the occasion of Birth Anniversary of Sardar Vallabhbhai Patel<br>Key speaker - Shri Raka. Sudhakar Rao, Senior Journalist | 01 | Two Hours |


Description:-

ROB/PIB, Telangana and Chandigarh has jointly organized a webinar on "Ek Bharath Shrestha Bharath – Festivals of States" on 29th October, 2020.

In her inaugural address Smt Shruti Patil, Director, ROB/PIB, Hyderabad described about the theme EBSB and Festivals of States.




In their opening remarks Shri S.Venkateswar, DG (South) and Smt. Devpreet Singh, ADG (North Zone), Min. of I&B, Govt. of India explained the importance of unity and shared the information of Festivals of Telangana and Chandigarh.







Shri Mamidi Hari Krishna, Director, Dept., of Culture, Govt. of Telangana was the key speaker from Telangana. He briefed about the Festivals of Telangana viz., Bathukamma, Bonalu Jatara, Dasara/Nava Ratri, etc., and the importance by playing a video. He also briefed about Nizam's dynasty and how Shri Sardar Vallabhbhai Patel united the states.









Dr Jagbir Rathee, Director, Youth Welfare, Maharshi Dayanand University, Rohtak and Dr Harvinder Rana, Cultural Supervisor, Dept., of Youth & Cultural Affairs, Kurukshetra University were participated in the webinar and briefed about the Festivals of Chandigarh and the importance of unity through their songs and art forms.





➢ Asst Directors/FPOs of ROB, Telangana has written articles on EBSB, Rashtriya Ekta Diwas on the occasion of Birth Anniversary of Sardar Vallabhbhai Patel and published in top Telugu newspapers in Telangana.

# నవభారత నిర్మాత

'పటేల్ దేశ స్వాతంత్ర్య పోరాట నిర్వాహకుడు మాత్రమే కాదు. ఆ పోరాటం తర్వాత నవ భారత్ నిర్మాణానికి రూపకర్తగా వ్యవహరించాడు. నిజానికి ఒక ఉద్యమకారుడు, రాజనీతజ్ఞుడుగా రాణించటం చాలా అరుదు. సర్దార్ పటేల్ ఇందుకు మినహాయింపు' అంటూ నవ భారత నిర్మాణంలో పటేల్ పోషించిన పాత్రను ప్రశంసిస్తూ మాంచెస్టర్ గార్డియన్ పత్రిక రాసిన ఈ వాక్యాలు ఆయన జీవిత చరిత్రకు, అఖండ భారతదేశ నిర్మాణానికి పటేల్ చేసిన నిరుపమాన సేవలకు అద్దం పడుతున్నాయి.

భిన్న మతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, అనేక భాషలకు నిలయమైన భారత దేశం నేడు ఐక్యంగా మనుగడ సాగించ కలుగుతుందంటే సర్దార్ పటేల్ నాయకత్వ పటిమ, దృఢ సంకల్పం, దూరదృష్టి, రాజనీతజ్ఞతలే కారణం. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న తరుణంలో పటేల్ లాంటి సమర్థ నాయకుడు ఉండటం వల్లనే నేడు మనం అందరం చూస్తున్న ఈ సువిశాల భారత దేశ నిర్మాణం సాధ్యం అయింది. దేశం విచ్ఛిన్నం కాకుండా ఏకతాటి పై నిలిపి ప్రపంచ దేశాలలో ఒక శక్తివంతమైన దేశంగా అభివృద్ధి చెందటానికి ఆ మహనీయుని దూరదృష్టి, పాలనా దక్షతే కారణం. ఎన్ని ఉపద్రవాలు వచ్చినా, విచ్ఛిన్నకర శక్తులు ఎన్ని కుట్రలు పన్నినా భారతదేశ ప్రజలంతా ఐకమత్యంతో ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలు సమకూర్చిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయి పటేల్.

అనేక ఉద్యమాలు, ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. బ్రిటీష్‌వాళ్ళు మన దేశాన్ని విడిచి వెళ్తూ భారత్, పాకిస్తాన్ రెండు దేశాలుగా విడగొట్టి దేశంలో చిచ్చురగిల్చి మరీ వెళ్లారు. దేశ విభజన జరిగిన ఆ తరుణంలో దేశం అంతా అల్లర్లతో అట్టుడికి పోతోంది. ఎక్కడ చూసినా అల్లర్లతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న అమృత్ సర్ పట్టణం మీదుగా పొరుగు దేశానికి ఎవరినీ వెళ్లనీయటం లేదు. అలాగే ఆ దేశం నుంచి ఎవరినీ మన దేశంలోకి రానివ్వటంలేదు. మరో వైపున దేశంలో 625కి పైగా ఉన్న చిన్న, పెద్ద సంస్థానాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది. భారతదేశంలో విలీనం కావాలా, స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుని మనుగడ సాగించాలనే విషయంలో సంస్థానాధీశులు తర్జన, భర్జన పడుతున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పాటైన తొలి మంత్రివర్గంలో ఉప ప్రధాన మంత్రిగా, హోమ్ శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సర్దార్ పటేల్ భుజస్కంధాలపై దేశ భవిష్యత్తు నిర్మించే భారం పడింది. ఎన్ని ఒత్తిడులు ఎదురైనా తొణకకుండా, బెణకకుండా, నిగ్రహంతో ఎంత జటిలమైన సమస్యనైనా నేర్పుతో, ఓర్పుతో పరిష్కరించే గొప్ప నాయకుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయి పటేల్ దేశం ఎదుర్కొంటున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించారు. ముందుగా దేశంలో శాంతి భద్రతలను పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రజలలో ఉన్న భయాందోళనలను పోగొట్టి, ఘర్షణలను నివారించారు. పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న రాష్ట్రాల ప్రజలతో మాట్లాడి స్వేచ్ఛగా ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా రెండు దేశాలలో ప్రజల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. అల్లర్లను నియంత్రించి దేశంలో శాంతి నెలకొనేలా చేశారు. దేశంలో ఓ పక్క శాంతిని నెలకొల్పేందుకు చర్యలు చేపడుతూనే సంస్థానాల విలీన ప్రక్రియను ప్రారంభించారు. సంప్రదింపులు, చర్చల ద్వారా దేశ ఆవిర్భావ సమయంలో ఉన్న అన్ని సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి సమైక్య, విశాల భారతదేశాన్ని నిర్మించారు. ట్రావన్ కోర్, హైదరాబాద్, భోపాల్, పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న జోధ్ పూర్, జెసల్మీర్.. లాంటి రాష్ట్రాలు పాకిస్తాన్ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం అందుకున్న పటేల్ సమస్య మరింత జటిలం కాకుండా, శాంతియుతంగా సంప్రదింపులు జరిపి పరిష్కరించారు. ముఖ్యంగా సంస్థానాధీశుల మదిలో ఉన్న అనేక భయాలు, అపోహలు, అపార్థాలు తొలగిపోయే విధంగా సుదీర్ఘ లేఖ రాశారు. ఏ మాత్రం హింసకు తావులేకుండా కేవలం తన చతురత, రాజనీతజ్ఞతల ద్వారానే వారిలో విశ్వాసం కలిగించి అన్ని రాజ్యాలను ఏ ప్రతిఫలం ఆశించకుండా మన దేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ పటేల్‌కే దక్కుతుంది. హైదారాబాద్ రాష్ట్రం విలీనం విషయంలో కూడా పటిష్టమైన వ్యూహంతో వ్యవహరించారు. స్వాతంత్ర్యం అనంతరం మరికొంత కాలం వేచి చూసిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేస్తానని ఏడో నిజామ్ ప్రతిపాదించాడు. కానీ, నిజాం వైఖరిపట్ల అనుమానంగా ఉన్న పటేల్ అందుకు సముఖంగా లేరు. ఇదే సమయంలో నిజాం సంస్థానంలోని రజాకార్లు అల్లర్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలుసుకున్నారు. పరిస్థితిని గమనించి నిజాం సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి ఇదే సరైన సమయంగా పటేల్ భావించారు. ''ఆపరేషన్ పోలో'' ద్వారా సైనిక చర్యను చేపట్టి హైదరాబాద్‌సంస్థానాన్ని 1948 సెప్టెంబరు 17వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. హైదారాబాద్ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగం అయింది. పరిస్థితులకు అనుగుణంగా ఎటువంటి కఠిన నిర్ణయాలు తీసుకుని, అమలు చేయగల ధీశాలీ సర్దార్ పటేల్.

చిన్న, చిన్న సమస్యలకే మనో ధైర్యాన్ని కోల్పోతున్న నేటి యువత పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుజరాత్ రాష్ట్రంలో ఖేడ జిల్లాలోని నడియాడ్ గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో 1875 అక్టోబర్ 31వ తేదీన జన్మించిన పటేల్ జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. జవేరిభాయి, లాడ్ బాయి దంపతులకు నాల్గవ సంతానమైన పటేల్ స్వయం కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. ప్రాథమిక విద్య కరంసాద్‌లో, హైస్కూల్ విద్య పెట్లాడ్‌లో పూర్తి చేశారు. ఓవైపు చదువుకుంటూనే తండ్రికి వ్యవసాయ పనుల్లో సహాయపడేవారు. వ్యవసాయం అంటే పటేల్ కు చాలా ఇష్టం. జిల్లా స్థాయిలో నిర్వహించే ప్లీడరు పరీక్షల్లో పాసైన వెంటనే గోద్రాలో లాయరుగా ప్రాక్టీస్ ప్రారంభించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన పటేల్ పట్టుదలతో స్నేహితుల దగ్గర పుస్తకాలు తెచ్చుకుని చదివి లా పరీక్ష పాసయ్యారు. పటేల్‌కు 18వ ఏటనే 1893లో జావేరి భాయితో వివాహం అయింది. పటేల్‌కు 34 ఏళ్ల వయసులోనే భార్య అనారోగ్యంతో కన్ను మూశారు. ఆ వార్త తెలిసే సమయానికి పటేల్ కోర్టులో కేసును వాదిస్తున్నారు. భార్య మరణవార్త తెలిసినా ఏ మాత్రం చలించకుండా నిగ్రహంతో వాదనలు పూర్తి చేశారు. వృత్తి పట్ల, చేసే పని పట్ల ఆయనకు ఉన్న అంకిత భావానికి ఈ సంఘటనే నిదర్శనం. ఆ తర్వాత మరలా వివాహం చేసుకోకుండా శేషజీవితాన్ని అంతా ప్రజాసేవకే అంకితం చేసిన మహనీయుడు. లండన్‌లో లా కోర్సులో డిస్టింక్షన్‌లో పాసై 50 పౌండ్ల నగదు బహుమతిని గెలుచుకున్న అత్యంత ప్రతిభాశాలి పటేల్. లండన్ నుంచి 1913లో వచ్చిన వెంటనే అహమదాబాద్‌లో ప్రాక్టీసు ప్రారంభించారు. అనతికాలంలోనే ప్రముఖ న్యాయవాదిగా ఖ్యాతిని ఆర్జించారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర నిర్వహించారు. గాంధీజీకి వెన్నుదన్నుగా ఉంటూ స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. సహాయ నిరాకరణ ఉద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమం తదితర పోరాటాలన్నింటిలో పటేల్ కీలక పాత్ర వహించారు. కరాచీలో 1931లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అధ్యక్షుడిగా ఎన్నికై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. మహాత్మ గాంధీజీతో 1917లో పరిచయం అయిన దగ్గర నుంచి తుది శ్వాస విడిచేవరకు ఆయన అడుగు జాడల్లో నడుస్తూ అత్యంత సన్నిహితులలో ఒకరిగా మెలిగారు. గోద్రాలో జరిగిన మొదటి గుజరాతీ సభకు గాంధీజీ అధ్యక్షుడు కాగా కార్యదర్శిగా వల్లభ్ భాయి పటేల్‌ను నియమించారు. సర్దార్ పటేల్ నాయకత్వంలో బర్దోలి తాలూకాలో అనూహ్యంగా పెంచిన భూమి శిస్తుకు వ్యతిరేకంగా రైతులు నిర్వహించిన సత్యాగ్రహం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉజ్వల ఘట్టంగా పేర్కొనవచ్చు. సుమారు 80 గ్రామాల రైతులు పాల్గొన్న ఈ ఉద్యమం ధాటికి బ్రిటీషు ప్రభుత్వానికి వణుకు పుట్టింది. చివరకు రైతులతో సంధి కుదుర్చుకోక తప్పలేదు. ఈ ఉద్యమ సమయంలోనే బర్దోలి రైతులు పటేల్‌కు సర్దార్ బిరుదును ఇచ్చి గౌరవించారు. కేవలం బర్దోలి రైతులకే కాదు యావత్ భారతావనికి ఆ మహనీయుడు సర్దారే. గాంధీజీని బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసి జైలులో పెట్టినప్పుడు కూడా ముందుండి ఉద్యమాన్ని నడిపి అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని, దేశ ప్రజలలో రగులుతున్న స్వాతంత్ర్య కాంక్షను అణచి వేయలేరని పటేల్ బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేశారు. గాంధీజీ సాన్నిహిత్యంలో రాటు తేలిన సర్దార్ పటేల్ పైకి ఎంతో గంభీరంగా కనిపించినా పటేల్ సున్నిత హృదయం గల వ్యక్తి అని గాంధీ మహాత్ముడే ఒకసారి కొనియాడారంటే ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. గాంధీజీని, సర్దార్ పటేల్‌ను ఏడాది పాటు (1932-33) యరవాడ జైల్లో ఉంచారు. జైలు నుంచి విడుదల ఆయన సందర్భంలో పటేల్ గురించి మాట్లాడుతూ, 'పటేల్ అత్యంత ధైర్యశాలి అని మాత్రమే నాకు తెలుసు. కానీ, ఆయనలో ఓ మాతృమూర్తికి ఉన్నంత సున్నిత హృదయం కూడా దాగి ఉందని జైలులో నాకు తాను చేసిన సపర్యల ద్వారా అర్థం అయింది, నాకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా పటేల్ రాత్రంతా నిద్రపోయే వారు కాదు, నిత్యం నన్ను కనిపెట్టుకుంటూ, నాకు ఏ మాత్రం అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునేవారు' అని బాపూజీ అన్న మాటల ద్వారా పటేల్ ఎంత సున్నిత మనస్కులో, ప్రజల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో మనకు అవగతమవుతుంది.


పదవి వ్యామోహంతో ఎంతకైనా తెగిస్తూ విలువలకు తిలోదకాలు ఇస్తున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు ఆదర్శప్రాయమైన పటేల్ జీవితం గురించి తెలుసుకోవాల్సింది, నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. దేశానికి తొలి ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తృణప్రాయంగా వదులుకున్న మహనీయుడు పటేల్. ఇందుకు 1946లో జరిగిన సంఘటన ఆయన ఉదారతకు, నిస్వార్థ జీవితానికి చక్కని ఉదాహరణ. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నప్పటికి గాంధీజీ సూచన మేరకు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో పోటీ నుంచి తప్పుకుని నెహ్రూకు అవకాశం కల్పించారు. ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టినవారే దేశ ప్రథమ ప్రధాని అవుతారని తెలిసి కూడా సర్దార్ పటేల్ పోటీ నుంచి విరమించుకుని తన ఔన్నత్యాన్ని నిరూపించుకున్నారు. ఆయన ఎన్నడూ పదవుల కోసం పాకులాడలేదు. దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. దేశ పాలనా వ్యవస్థను నిర్దేశించే భారత రాజ్యాంగాన్ని రూపొందించటంలో కూడా పటేల్ కీలక భూమికను పోషించారు. రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను నియమించటంలో కీలకంగా వ్యవహరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు గుండె లాంటి ప్రాథమిక హక్కుల కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన పటేల్ ప్రజలకు ఆరు వజ్రాయుధాలను అందించి (ప్రాథమిక హక్కులు) ప్రపంచంలోనే భారతదేశం ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశంగా రూపొందటానికి పునాది వేశారు. అంతేకాదు, దూరదృష్టితో దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలాంటి అఖిల భారత సర్వీసుల ఏర్పాటులో కూడా పటేల్ కీలకపాత్ర వహించారు. ఆయన దార్శనికత మూలంగా ఆవిర్భవించిన ఈ సర్వీసులు దేశంలో సమర్థ పాలన అందించే వాహికలుగా రూపొందాయి. దేశ సమగ్రతను పెంపొందించటంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి.

భారత మాత ముద్దు బిడ్డ, దేశానికి నిరుపమాన సేవలు అందించిన సర్దార్ పటేల్‌కు 1991లో ప్రభుత్వం దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారత్ రత్న బిరుదును ప్రకటించి గౌరవించింది. దేశ ప్రజలలో జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించే లక్ష్యంతో అఖండ భారతావని నిర్మాత, స్ఫూర్తి ప్రదాత, ఉక్కు మనిషి, భారత రత్న సర్దార్ పటేల్ జన్మదినోత్సవం రోజైన అక్టోబర్ 31వ తేదీన 2014 నుంచి 'రాష్ట్రీయ ఏక్తా దివస్'గా జరుపుకుంటూ దేశం యావత్తు ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తోంది. దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలు తరతరాల ప్రజలు గుర్తుంచుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పటేల్ 'ఐక్యత ప్రతిమ'ను ('స్టాట్యూ ఆఫ్ యూనిటీ') నిర్మించింది. గుజరాత్ రాష్ట్రంలో నర్మదా నది మధ్యలో సర్దార్ సరోవర్ డ్యామ్ దగ్గరలో దీనిని నెలకొల్పారు. దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలి.



- ఇనుముల హరిబాబు
అసిస్టెంట్ డైరెక్టర్, రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో
98493 29049

పదవి వ్యామోహంతో ఎంతకైనా తెగిస్తూ విలువలకు తిలోదకాలు ఇస్తున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు ఆదర్శప్రాయమైన పటేల్ జీవితం గురించి తెలు సుకోవాల్సింది, నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. దేశానికి తొలి ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తృణ ప్రాయంగా వదులుకున్న మహనీయుడు పటేల్. ఇందుకు 1946లో జరిగిన సంఘటన ఆయన ఉదారతకు, నిస్వార్థ జీవితానికి చక్కని ఉదాహరణ.



నేడు రాష్ట్రీయ ఏక్తా దివస్

Sat, 31 October 2020
https://epaper.prabhanews.com/c/56026928

# పటేల్ 'ఉక్కు' సంకల్పమే సమైక్య భారతావని

రావణకాష్టంగా మండుతున్న కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వానికి ఏడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. ఇదే సమయంలో పూర్వ హైదరాబాద్ సంస్థానం పరిధిలోని ప్రాంతాలు మాత్రం అభివృద్ధి, ఆధునికతలో ముందున్నాయి. హైదరాబాద్ మహానగరం ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకోవడానికి ఉరకలు వేస్తోంది. దీనికంతా స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బర్డోలీ రైతు ఉద్యమ వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పమే కారణం. నేటి అఖిల భారత నిర్మాణానికి ఆయన పట్టుదలే పునాది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగం కావడానికి ఆయన ఆపరేషన్ 'పోలో' పేరుతో చేపట్టిన పోలీసు చర్య భారతదేశతచరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. అతి తక్కువ కాలంలో 625 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు. ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్‌గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు విలీనంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది. గుజరాత్‌లో మారుమూల కుగ్రామంలో జన్మించిన ఆయన రైతు ఉద్యమాన్ని నిర్మించి స్వాతంత్ర సాధన ఉద్యమంలో మహాత్మాగాంధీకి కుడి భుజంగా నిలిచారు. స్వాతంత్రం అనంతరం భారతదేశ నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. నేటి అభివృద్ధి, ప్రశాంత జీవనం, స్వేచ్ఛా వాయువులు అనుభవిస్తున్న యువతీ, యువకులకు సర్దార్ పటేల్ సాధించిన విజయాల గురించి తెలియాల్సి ఉంది. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భారతదేశాన్నిఆక్రమించుకొని ఆది నుంచీ విభజించు పాలించు విధానాన్ని అవలంభించింది. మత ప్రాతిపదికన దేశాన్ని రెండు ముక్కలు చేసింది. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టింది. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్‌లో కలవచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు అని భారతదేశ చివరి వైస్రాయ్ గా పనిచేసిన లార్డ్ లూయిస్ ఎడ్వర్డ్ మౌంట్ బాటెన్ ప్రకటించారు. పైగా సంస్థానాలపై బలప్రయోగం ఉపయోగించకుండా కేవలం చర్చలు ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోవాలని నిబంధన విధించారు. 1947 నాటికి దేశంలో 625 స్వదేశీ సంస్థానాలు ఉన్నాయి. వీటిలో కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ మినహా మిగిలినవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో బేషరుతుగా ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమయ్యాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్, తన విశ్వసనీయ కార్యదర్శి ప్రఖ్యాత ఐసిఎస్ అధికారి వి.పి. మీనన్‌తో కలిసి 1940ల ఆరంభం నుండే సంస్థానాలను భారతీయ యూనియన్‌కు ఒప్పించడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నారు. మెజారిటీ సంస్థానాలు భారత్ యూనియన్‌లో కలవడానికి అంగీకారం తెలిపాయి. కానీ కశ్మీర్, జునాగడ్, హైదరాబాద్ సంస్థానాలు భారత యూనియన్‌లో చేరడానికి అంగీకరించలేదు. భారత యూనియన్‌కు అంగీకరించని సంస్థానాలలో హైదరాబాద్ సంస్థానం కీలకంగా ఉంది. ప్రధానంగా భౌగోళికంగా దాని పరిధి, స్థానం కారణంగా భారత యూనియన్ సమగ్రత, సార్వభౌమత్వం, రక్షణ రీత్యా ఎంతో కీలకమైనది. హైదరాబాద్ అతిపెద్ద రాచరిక రాష్ట్రం మాత్రమే కాదు. దాని మొత్తం భౌగోళిక ప్రాంతం యునైటెడ్ కింగ్‌డమ్ కంటే పెద్దది. హైదరాబాద్ సంస్థానంలో నేటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్‌వంటి అనేక రాష్ట్రాలు ఉన్నాయి. అప్పుడు హైదరాబాద్‌ను నిజాం అసఫ్ జాహి రాజవంశం యొక్క ఏడవ పాలకుడు నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలించాడు. ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా పేరొందిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తమ సంస్థానానికి సొంత కరెన్సీ, రైల్వే, రేడియో ఇంజినీరింగ్, సైనిక వ్యవస్థలు ఉండటంతో హైదరాబాద్‌ను స్వంతంత్ర రాజ్యంగా నిలబెట్టుకోవాలనుకున్నారు. కొంత కాలం వేచి చూసిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తానని ఏడో నిజామ్ ప్రతిపాదించాడు. కానీ ఇదే సమయంలో నిజాం సంస్థానంలోని రజాకార్లు మతకల్లోలాన్ని సృష్టించి ఆ ప్రాంతంలోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ సమయంలో ఒక సందర్భంలో సర్దార్ పటేల్ భారతదేశంలోని సంస్థానాలలో అత్యంత క్లిష్టమైన సవాలు ఏమిటనే దాని గురించి మాట్లాడుతూ "భారతదేశపు కడుపులో ఒక స్వతంత్ర హైదరాబాద్ క్యాన్సర్‌ను కలిగి ఉంది" అని పేర్కొనట్లు చెప్తారు. ఏడవ నిజాం ఆగస్టు 15, 1947 న హైదరాబాద్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నాడు. లార్డ్ మౌంట్ బాటన్ 1948 జూన్ లో హెడ్స్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రతిపాదించాడు. ఇది హైదరాబాద్‌కు భారతదేశం క్రింద స్వయంప్రతిపత్తికలిగిన దేశంగా హోదా ఇచ్చింది. నిజాం బ్రిటీష్ కామన్వెల్త్ నేషన్స్ క్రింద పూర్తి స్వాతంత్ర హోదాను కోరుకున్నాడు. నిజాం వ్యూహాలు, ఉద్దేశాలు సర్దార్ పటేల్ గ్రహించారు. అందుకే సర్దార్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి పట్టుదలతో వ్యవహరించారు. ఇదే సమయంలో మరోవైపు ఇక్కడ ఒక సమాంతర ఉద్యమం జరుగుతోంది. నిజాం నుండి స్వేచ్ఛను పొందటానికి సంస్థానంలోని ప్రజలంతా పోరాడుతున్నారు. భూస్వామ్య, మత అణిచివేత హైదరాబాద్ సంస్థానం పరిధిలోని భూమి నేరుగా నిజాం యాజమాన్యంలో లేదా నిజాం జాగీర్ల ఆధీనంలో ఉంది. వెట్టి చాకిరీ, లైంగిక దాడులు, రైతులపై అక్రమంగా పన్నులు విధించడం తదితర రూపాల్లో దోపిడీ కొనసాగింది. మెజారిటీ ప్రజల భాషను కాదని, బలవంతంగా ఉర్దూ భాషను రుద్దడంతో 1920లలో సాంస్కృతికంగా, భాషా పరంగా నిజాం పాలనపై ఉద్యమం మొదలైంది. ఆంధ్ర జనసంఘం రూపంలో తెలుగు భాషా పోరాటం ముందుకొచ్చింది. 1940 ల నాటికి ఆంధ్ర జనసంఘం ఆంధ్ర మహాసభగా రూపాంతరం చెందింది, మరోవైపు కమ్యూనిస్టులు తమ ప్రభావాన్ని చూపడం ప్రారంభించారు. 1946 జూలై నుంచి మొదలై రెండు నెలల కాలంలో 4000 గ్రామాలలో ఉద్యమం వ్యాపించింది. అక్టోబర్ 1946 లో నిజాం ఆంధ్ర మహాసభను నిషేధించింది. 1947 ఆగస్టు -15 స్వాతంత్రం, సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనంతో హైదరాబాద్ సంస్థానం పరిధిలో మగ్గుతున్న మెజారిటీ ప్రజలు కూడా భారత యూనియన్‌లో విలీనం కావాలని కోరుకున్నారు. ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానంలో ఖాసీంరజ్వీ ఆధ్వర్యంలో ఒక పారామిలిటరీ సంస్థను నిజాం ప్రోత్సహించారు. గ్రామాలపై దాడులు చేసి దోచుకోవడం, కనిపించిన వారిని చంపుతూ పోయారు. ఈ దాడులకు ప్రతీకారంగా మరోవైపు రైతులు, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ తిరుగుబాటు మొదలైంది. ఈ వాతావరణంలోనే భారత సైన్యం జనరల్ జెఎన్ చౌదరి ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంలోకి అడుగుపెట్టింది. 1947 సెప్టెంబరు 13 న ప్రారంభమైన ఆపరేషన్ మూడు రోజులు పాటు కొనసాగి అదే నెల 17 న ముగిసింది. కేవలం మూడురోజులలోనే నిజాం, రజాకారు బృందాలు లొంగిపోయాయి. ఆపరేషన్ పోలో భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని ఒక భాగంగా చేయాలని నిశ్చయించుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాంతో సంప్రదింపులు కొనసాగిస్తూనే యుద్ధ వ్యూహాలు సిద్ధం చేశారు. హైదరాబాద్ సంస్థానంలో మైదానాలు ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు చర్యకు ప్రణాళిక సిద్ధం చేశారు. మేజర్ జనరల్ జయంతోనాథ్ చౌదరి నేతృత్వంలో 36,000 మంది భారత దళాలు హైదరాబాద్‌లోకి ప్రవేశించడానికి సన్నద్ధమయ్యారు. 1948 సెప్టెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లోకి దళాలను కదిలించే మార్గాలను అన్వేషించడానికి, పోలీసు చర్య చేపట్టడానికి పటేల్ భారత సైన్యంతో ఉన్నత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 13 తెల్లవారుజామున, "ఆపరేషన్ పోలో" అనే కోడ్ పేరుతో మేజర్ జనరల్ చౌదరి ఆధ్వర్యంలోని భారత దళాలు హైదరాబాద్‌లోకి వెళ్లడం ప్రారంభించాయి. ముందస్తుగా శక్తి షోలాపూర్-హైదరాబాద్ రహదారి (186 మైళ్ళు), బెజవాడ(ఇప్పుడు విజయవాడ) - హైదరాబాద్ రహదారి (160 మైళ్ళు) వెంట "స్టేట్ ఆఫ్ ది ఆర్ట్" సైనిక పరికరాలతో సంస్థానంలోకి అడుగుపెట్టాయి. అప్పటివరకూ వివిధ రాజ్యాలు, ఆంగ్లేయులతో రాజీ, లొంగుబాటు ధోరణితో వ్యవహరించిన నిజాం సంస్థానం ఆర్మీ యుద్ధ సన్నద్ధతలో బలహీనంగా ఉంది. భారత ఆర్మీ ఎంతో ముందజలో ఉంది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో దాదాపు 100 గంటల్లో ముగిసింది. 17 సెప్టెంబర్ 1948 న నిజాం కాల్పుల విరమణ ప్రకటించింది. తన అధికారిక రేడియోలో ఈ ప్రకటన ప్రసారం కూడా చేసింది. 1948 సెప్టెంబర్ 18 న, సాయంత్రం 4 గంటలకు అధికారిక లొంగిపోయే కార్యక్రమం జరిగింది. దీనిలో మేజర్ జనరల్ ఎల్-ఎడ్రూస్ నేతృత్వంలోని హైదరాబాద్ ఆర్మీ భారత సైన్యానికి నాయకత్వం వహిస్తున్న జనరల్ చౌదరికి లొంగిపోయింది. దీని తరువాత సర్దార్ పటేల్, నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇండియన్ యూనియన్‌కు విధేయుడిగా ఉంటానని, సన్నిహిత సహకారంతో పనిచేస్తానని నిజాం హామీ ఇచ్చాడు. భారత ప్రభుత్వం రజాకార్ సంస్థను నిషేధించింది. దాని నాయకుడు ఖాసీంరజ్వీని అరెస్టు చేసింది. అనంతరం కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. అలా 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు పూర్తిస్థాయి స్వేచ్ఛా, స్వాతంత్రాలను పొందారు. స్వాతంత్రం అనంతరం ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిత్వశాఖ బాధ్యతలు చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వ పటిమ, రాజనీతిజ్ఞత, వ్యూహ చతురత, ఉక్కు సంకల్పమే నేటి భారతదేశం సంపూర్ణత్వం పొందడానికి కారణమయ్యింది. స్వాతంత్ర సాధనతోపాటు ఆధునిక భారతదేశంగా రూపాంతరం చెందడానికి ఆయన కృషి మరువలేనిది. అక్టోబరు 31న జయంతి సందర్భంగా మరోసారి ఆయన సేవలను స్మరించుకుందాము. సమగ్ర భారత అభివృద్ధికి ప్రతిన తీసుకుందాము. **- పత్రికా సమాచార కార్యాలయం, హైదరాబాద్**

# పటేల్ 'ఉక్కు' సంకల్పమే సమైఖ్య భారతావని

హైదరాబాద్ అక్టోబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి)

రావణకాష్టంగా మండుతున్న కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వానికి ఏడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. ఇదే సమయంలో పూర్వ హైదరాబాద్ సంస్థానం పరిధిలోని ప్రాంతాలు మాత్రం అభివృద్ధి, ఆధునికతలో ముందున్నాయి. హైదరాబాద్ మహానగరం ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకోవడానికి ఉరకలు వేస్తోంది. దీనికంతా స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బర్డోలీ రైతు ఉద్యమ వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పమే కారణం.

నేటి అఖిల భారత నిర్మాణానికి ఆయన పట్టుదలే పునాది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగం కావడానికి ఆయన ఆపరేషన్ 'పోలో' పేరుతో చేపట్టిన పోలీసు చర్య భారతదేశతచరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. అతి తక్కువ కాలంలో 625 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు. ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్‌గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు వీలినంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది.

గుజరాత్‌లో మారుమూల కుగ్రామంలో జన్మించిన ఆయన రైతు ఉద్యమాన్ని నిర్మించి స్వాతంత్ర సాధన ఉద్యమంలో మహాత్మగాంధీకి కుడి భుజంగా నిలిచారు. స్వాతంత్రం అనంతరం భారతదేశ నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. నేటి అభివృద్ధి, ప్రశాంత జీవనం, స్వేచ్ఛా వాయువులు అనుభవిస్తున్న యువతీ, యువకులకు సర్దార్ పటేల్ సాధించిన విజయాల గురించి తెలియాల్సి ఉంది.

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భారతదేశాన్నిఆక్రమించుకొని ఆది నుంచీ విభజించు పాలించు విధానాన్ని అవలంభించింది. మత ప్రాతిపదికన దేశాన్ని రెండు ముక్కలు చేసింది. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టింది. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్‌లో కలవచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు అని భారతదేశ చివరి వైస్రాయ్ గా పనిచేసిన లార్డ్ లూయిస్ ఎడ్వర్డ్ మౌంట్ బాటెన్ ప్రకటించారు. పైగా సంస్థానాలపై బలప్రయోగం ఉపయోగించకుండా కేవలం చర్చలు ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోవాలని నిబంధన విధించారు.

1947 నాటికి దేశంలో 625 స్వదేశీ సంస్థానాలు ఉన్నాయి. వీటిలో కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ మినహా మిగిలినవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో బేషరుతుగా ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమయ్యాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్, తన విశ్వసనీయ కార్యదర్శి ప్రఖ్యాత ఐసిఎస్ అధికారి వి.పి. మీనన్‌తో కలిసి 1940ల ఆరంభం నుండే సంస్థానాలను భారతీయ యూనియన్‌కు ఒప్పించడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నారు. మెజారిటీ సంస్థానాలు భారత్ యూనియన్‌లో కలవడానికి అంగీకారం తెలిపాయి. కానీ కశ్మీర్, జునాగడ్, హైదరాబాద్ సంస్థానాలు భారత యూనియన్‌లో చేరడానికి అంగీకరించలేదు. భారత యూనియన్‌కు అంగీకరించని సంస్థానాలలో హైదరాబాద్ సంస్థానం కీలకంగా ఉంది. ప్రధానంగా భౌగోళికంగా దాని పరిధి, స్థానం కారణంగా భారత యూనియన్ సమగ్రత, సార్వభౌమత్వం, రక్షణ రీత్యా ఎంతో కీలకమైనది. హైదరాబాద్ అతిపెద్ద రాచరిక రాష్ట్రం మాత్రమే కాదు. దాని మొత్తం భౌగోళిక ప్రాంతం యునైటెడ్ కింగ్‌డమ్ కంటే పెద్దది. హైదరాబాద్ సంస్థానంలో నేటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్‌వంటి అనేక రాష్ట్రాలు ఉన్నాయి. అప్పుడు హైదరాబాద్‌ను నిజాం అసఫ్ జాహి రాజవంశం యొక్క ఏడవ పాలకుడు నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలించాడు. ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా పేరొందిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తమ సంస్థానానికి సొంత కరెన్సీ, రైల్వే, రేడియో ఇంజనీరింగ్, సైనిక వ్యవస్థలు ఉండటంతో హైదరాబాద్‌ను స్వతంత్ర రాజ్యంగా నిలబెట్టుకోవాలనుకున్నారు. కొంత కాలం వేచి చూసిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తానని ఏడో నిజామ్ ప్రతిపాదించాడు. కానీ ఇదే సమయంలో నిజాం సంస్థానంలోని రజాకార్లు మతకల్లోలాన్ని సృష్టించి ఆ ప్రాంతంలోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ సమయంలో ఒక సందర్భంలో సర్దార్ పటేల్ భారతదేశంలోని సంస్థానాలలో అత్యంత క్లిష్టమైన సవాలు ఏమిటనే దాని గురించి మాట్లాడుతూ "భారతదేశపు కడుపులో ఒక స్వతంత్ర హైదరాబాద్ క్యాన్సర్‌ను కలిగి ఉంది" అని పేర్కొనట్లు చెప్తారు.

ఏడవ నిజాం ఆగస్టు 15, 1947 న హైదరాబాద్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నాడు. లార్డ్ మౌంట్ బాటన్ 1948 జూన్ లో హెడ్స్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రతిపాదించాడు. ఇది హైదరాబాద్‌కు భారతదేశం క్రింద స్వయంప్రతిపత్తికలిగిన దేశంగా హోదా ఇచ్చింది. నిజాం బ్రిటీష్ కామన్వెల్త్ నేషన్స్ క్రింద పూర్తి స్వాతంత్ర హోదాను కోరుకున్నాడు. నిజాం వ్యూహాలు, ఉద్దేశాలు సర్దార్ పటేల్ గ్రహించారు. అందుకే సర్దార్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి పట్టుదలతో వ్యవహరించారు. ఇదే సమయంలో మరోవైపు ఇక్కడ ఒక సమాంతర ఉద్యమం జరుగుతోంది. నిజాం నుండి స్వేచ్ఛను పొందటానికి సంస్థానంలోని ప్రజలంతా పోరాడుతున్నారు.

## భూస్వామ్య, మత అణిచివేత

హైదరాబాద్ సంస్థానం పరిధిలోని భూమి నేరుగా నిజాం యాజమాన్యంలో లేదా నిజాం జాగీర్ల ఆధీనంలో ఉంది. వెట్టి చాకిరీ, లైంగిక దాడులు, రైతులపై అక్రమంగా పన్నులు విధించడం తదితర రూపాల్లో దోపిడీ కొనసాగింది. మెజారిటీ ప్రజల భాషను కాదని, బలవంతంగా ఉర్దూ భాషను రద్దడంతో 1920లలో సాంస్కృతికంగా, భాషా పరంగా నిజాం పాలనపై ఉద్యమం మొదలైంది. ఆంధ్ర జనసంఘం రూపంలో తెలుగు భాషా పోరాటం ముందుకొచ్చింది. 1940 ల నాటికి ఆంధ్ర జనసంఘం ఆంధ్ర మహాసభగా రూపాంతరం చెందింది, మరోవైపు కమ్యూనిస్టులు తమ ప్రభావాన్ని చూపడం ప్రారంభించారు. 1946 జూలై నుంచి మొదలై రెండు నెలల కాలంలో 4000 గ్రామాలలో ఉద్యమం వ్యాపించింది. అక్టోబర్ 1946 లో నిజాం ఆంధ్ర మహా సభను నిషేధించింది. 1947 ఆగస్టు %--%15 స్వాతంత్రం, సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనంతో హైదరాబాద్ సంస్థానం పరిధిలో మగ్గుతున్న మెజారిటీ ప్రజలు కూడా భారత యూనియన్‌లో విలీనం కావాలని కోరుకున్నారు.

ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానంలో ఖాసీంరజ్వీ ఆధ్వర్యంలో ఒక పారామిలిటరీ సంస్థను నిజాం ప్రోత్సహించారు. గ్రామాలపై దాడులు చేసి దోచుకోవడం, కనిపించిన వారిని చంపుతూ పోయారు. ఈ దాడులకు ప్రతీకారంగా మరోవైపు రైతులు, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ తిరుగుబాటు మొదలైంది. ఈ వాతావరణంలోనే భారత సైన్యం జనరల్ జెఎన్ చౌదరి ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంలోకి అడుగుపెట్టింది. 1947 సెప్టెంబరు 13 న ప్రారంభమైన ఆపరేషన్ మూడు రోజులు పాటు కొనసాగి అదే నెల 17 న ముగిసింది. కేవలం మూడురోజులలోనే నిజాం, రజాకారు బృందాలు లొంగిపోయాయి.

## ఆపరేషన్ పోలో

భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని ఒక భాగంగా చేయాలని నిశ్చయించుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాంతో సంప్రదింపులు కొనసాగిస్తూనే యుద్ధ వ్యూహాలు సిద్ధం చేశారు.

హైదరాబాద్ సంస్థానంలో మైదానాలు ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు చర్యకు ప్రణాళిక సిద్ధం చేశారు. మేజర్ జనరల్ జయంతోనాథ్ చౌదరి నేతృత్వంలో 36,000 మంది భారత దళాలు హైదరాబాద్‌లోకి ప్రవేశించడానికి సన్నద్ధమయ్యారు. 1948 సెప్టెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లోకి దళాలను కదిలించే మార్గాలను అన్వేషించడానికి, పోలీసు చర్య చేపట్టడానికి పటేల్ భారత సైన్యంతో ఉన్నత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 13 తెల్లవారుజామున, "ఆపరేషన్ పోలో" అనే కోడ్ పేరుతో మేజర్ జనరల్ చౌదరి ఆధ్వర్యంలోని భారత దళాలు హైదరాబాద్‌లోకి వెళ్లడం ప్రారంభించాయి. ముందస్తుగా శక్తి షోలాపూర్-హైదరాబాద్ రహదారి (186 మైళ్ళు), బెజవాడ(ఇప్పుడు విజయవాడ) -హైదరాబాద్ రహదారి (160 మైళ్ళు) వెంట "స్టేట్ ఆఫ్ ది ఆర్ట్" సైనిక పరికరాలతో సంస్థానంలోకి అడుగుపెట్టాయి. అప్పటివరకూ వివిధ రాజ్యాలు, ఆంగ్లేయులతో రాజీ, లొంగుబాటు ధోరణితో వ్యవహరించిన నిజాం సంస్థానం ఆర్మీ యుద్ధ సన్నద్ధతలో బలహీనంగా ఉంది. భారత ఆర్మీ ఎంతో ముందజలో ఉంది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో దాదాపు 100 గంటల్లో ముగిసింది.

17 సెప్టెంబర్ 1948 న నిజాం కాల్పుల విరమణ ప్రకటించింది. తన అధికారిక రేడియోలో ఈ ప్రకటన ప్రసారం కూడా చేసింది. 1948 సెప్టెంబర్ 18 న, సాయంత్రం 4 గంటలకు అధికారిక లొంగిపోయే కార్యక్రమం జరిగింది. దీనిలో మేజర్ జనరల్ ఎల్-ఎడ్రూస్ నేతృత్వంలోని హైదరాబాద్ ఆర్మీ భారత సైన్యానికి నాయకత్వం వహిస్తున్న జనరల్ చౌదరికి లొంగిపోయింది. దీని తరువాత సర్దార్ పటేల్, నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇండియన్ యూనియన్‌కు విధేయుడిగా ఉంటానని, సన్నిహిత సహకారంతో పనిచేస్తానని నిజాం హామీ ఇచ్చాడు. భారత ప్రభుత్వం రజాకార్ సంస్థను నిషేధించింది. దాని నాయకుడు ఖాసీంరజ్వీని అరెస్టు చేసింది. అనంతరం కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. అలా 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు పూర్తిస్థాయి స్వేచ్ఛా, స్వాతంత్రాలను పొందారు.

స్వాతంత్రం అనంతరం ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిత్వశాఖ బాధ్యతలు చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వ పటిమ, రాజనీతిజత, వ్యూహ చతురత, ఉక్కు సంకల్పమే నేటి భారతదేశం సంపూర్ణత్వం పొందడానికి కారణమయ్యింది. స్వాతంత్ర సాధనతోపాటు ఆధునిక భారతదేశంగా రూపాంతరం చెందడానికి ఆయన కృషి మరువలేనిది. అక్టోబరు 31న జయంతి సందర్భంగా మరోసారి ఆయన సేవలను స్మరించుకుందాము. సమగ్ర భారత అభివృద్ధికి ప్రతిన తీసుకుందాము.

# పటేల్ 'ఉక్కు' సంకల్పమే సమైక్య భారతావని

హైద్రాబాద్, అక్టోబర్ 30 (విశాల తెలంగాణ) : రావణకాష్టంగా మండుతున్న కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వానికి ఏడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. ఇదే సమయంలో పూర్వ హైదరాబాద్ సంస్థానం పరిధిలోని ప్రాంతాలు మాత్రం అభివృద్ధి, ఆధునికతలో ముందున్నాయి. హైదరాబాద్ మహానగరం ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకోవడానికి ఉరకలు వేస్తోంది. దీనికంతా స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బర్దోలీ రైతు ఉద్యమ వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పమే కారణం. నేటి అఖిల భారత నిర్మాణానికి ఆయన పట్టుదలే పునాది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగం కావడానికి ఆయన ఆపరేషన్ 'పోలో' పేరుతో చేపట్టిన పోలీసు చర్య భారతదేశచరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. అతి తక్కువ కాలంలో 625 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు. ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్?రగా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు విలీనంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది. గుజరాత్‌లో మారుమూల కుగ్రామంలో జన్మించిన ఆయన రైతు ఉద్యమాన్ని నిర్మించి స్వాతంత్ర సాధన ఉద్యమంలో మహాత్మగాంధీకి కుడి భుజంగా నిలిచారు. స్వాతంత్రం అనంతరం భారతదేశ నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. నేటి అభివృద్ధి, ప్రశాంత జీవనం, స్వేచ్ఛా వాయువులు అనుభవిస్తున్న యువతీ, యువకులకు సర్దార్ పటేల్ సాధించిన విజయాల గురించి తెలియాల్సి ఉంది. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భారతదేశాన్నిఆక్రమించుకొని అది నుంచీ విభజించు పాలించు విధానాన్ని అవలంభించింది. మత ప్రాతిపదికన దేశాన్ని రెండు ముక్కలు చేసింది. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టింది. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశు లు భారత్ యూనియన్‌లో కలవచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు అని భారతదేశ చివరి వైస్రాయ్ గా పనిచేసిన లార్డ్ లూయిస్ ఎడ్వర్డ్ మౌంట్ బాటెన్ ప్రకటించారు. పైగా సంస్థానాలపై బలప్రయోగం ఉపయోగించకుండా కేవలం చర్చలు ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోవాలని నిబంధన విధించారు. 1947 నాటికి దేశంలో 625 స్వదేశీ సంస్థానాలు ఉన్నాయి. వీటిలో కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ మినహా మిగిలినవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో లేవరుతుగా ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమయ్యాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్, తన విశ్వసనీయ కార్యదర్శి ప్రఖ్యాత ఐసిఎస్ అధికారి వి.పి. మీనన్‌తో కలిసి 1940ల ఆరంభం నుండే సంస్థానాలను భారతీయ యూనియన్‌కు ఒప్పించడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నారు. మెజారిటీ సంస్థానాలు భారత్ యూనియన్‌లో కలవడానికి అంగీకారం తెలిపాయి. కానీ కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలు భారత యూనియన్‌లో చేరడానికి అంగీకరించలేదు. భారత యూనియన్‌కు అంగీకరించని సంస్థానాలలో హైదరాబాద్ సంస్థానం కీలకంగా ఉంది. ప్రధానంగా భౌగోళికంగా దాని పరిధి, స్థానం కారణంగా భారత యూనియన్ సమగ్రత, సార్వభౌమత్వం, రక్షణ రీత్యా ఎంతో కీలకమైనది. హైదరాబాద్ అతిపెద్ద రాచరిక రాష్ట్రం మాత్రమే కాదు. దాని మొత్తం భౌగోళిక ప్రాంతం యునైటెడ్ కింగ్‌డమ్ కంటే పెద్దది. హైదరాబాద్ సంస్థానంలో నేటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్ ఘఢ్‌వంటి అనేక రాష్ట్రాలు ఉన్నాయి. అప్పుడు హైదరాబాద్‌ను నిజాం అసఫ్ జాహి రాజవంశం యొక్క ఏడవ పాలకుడు నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలించాడు. ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా పేరొందిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తమ సంస్థానానికి సొంత కరెన్సీ, రైల్వే, రేడియో ఇంజనీరింగ్, సైనిక వ్యవస్థలు ఉండటంతో హైదరాబాద్‌ను స్వతంత్ర రాజ్యంగా నిలబెట్టుకోవాలనుకున్నారు. కొంత కాలం వేచి చూసిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తానని ఏడో నిజామ్ ప్రతిపాదించారు. కానీ ఇదే సమయంలో నిజాం సంస్థానంలోని రజాకార్లు మతకల్లోలాన్ని సృష్టించి ఆ ప్రాంతంలోని ప్రజలను భయబ్రాంతులకు గురిచేశారు. ఈ సమయంలో ఒక సందర్భంలో సర్దార్ పటేల్ భారతదేశంలోని సంస్థానాలలో అత్యంత క్లిష్టమైన సవాలు ఏమిటనే దాని గురించి మాట్లాడుతూ "భారతదేశపు కడుపులో ఒక స్వతంత్ర హైదరాబాద్ క్యాన్సర్‌ను కలిగి ఉంది" అని పేర్కొనట్లు చెప్తారు. ఏడవ నిజాం ఆగస్టు 15, 1947 న హైదరాబాద్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. లార్డ్ మౌంట్ బాటన్ 1948 జూన్ లో హెడ్స్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రతిపాదించారు. ఇది హైదరాబాద్‌కు భారతదేశం క్రింద స్వయంప్రతిపత్తికలిగిన దేశంగా హోదా ఇచ్చింది. నిజాం బ్రిటీష్ కామన్వెల్త్ నేషన్స్ క్రింద పూర్తి స్వాతంత్ర హోదాను కోరుకున్నారు. నిజాం వ్యూహాలు, ఉద్దేశాలు సర్దార్ పటేల్ గ్రహించారు. అందుకే సర్దార్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి పట్టుదలతో వ్యవహరించారు. ఇదే సమయంలో మరోవైపు ఇక్కడ ఒక సమాంతర ఉద్యమం జరుగుతోంది. నిజాం నుండి స్వేచ్ఛను పొందటానికి సంస్థానంలోని ప్రజలంతా పోరాడుతున్నారు.

భూస్వామ్య, మత ఆధిపత్యం

హైదరాబాద్ సంస్థానం పరిధిలోని భూమి నేరుగా నిజాం యాజమాన్యంలో లేదా నిజాం జాగీర్ల అధీనంలో ఉంది. వెట్టి చాకిరీ, లైంగిక దాడులు, రైతులపై అక్రమంగా పన్నులు విధించడం తదితర రూపాల్లో దోపిడీ కొనసాగింది. మెజారిటీ ప్రజల భాషను కాదని, బలవంతంగా ఉర్దూ భాషను రుద్దడంతో 1920లలో సాంస్కృతికంగా, భాషా పరంగా నిజాం పాలనపై ఉద్యమం మొదలైంది. ఆంధ్ర జనసంఘం రూపంలో తెలుగు భాషా పోరాటం ముందుకొచ్చింది. 1940 ల నాటికి ఆంధ్ర జనసంఘం ఆంధ్ర మహాసభగా రూపాంతరం చెందింది, మరోవైపు కమ్యూనిస్టులు తమ ప్రభావాన్ని చూపడం ప్రారంభించారు. 1946 జూలై నుంచి మొదలై రెండు నెలల కాలంలో 4000 గ్రామాలలో ఉద్యమం వ్యాపించింది. అక్టోబర్ 1946 లో నిజాం ఆంధ్ర మహా సభను నిషేధించింది. 1947 ఆగస్టు '15 స్వాతంత్రం, సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనంతో హైదరాబాద్ సంస్థానం పరిధిలో మగ్గుతున్న మెజారిటీ ప్రజలు కూడా భారత యూనియన్‌లో విలీనం కావాలని కోరుకున్నారు. ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానంలో ఖాసీంరజ్వీ ఆధ్వర్యంలో ఒక పారామిలిటరీ సంస్థను నిజాం ప్రోత్సహించారు. గ్రామాలపై దాడులు చేసి దోచుకోవడం, కనిపించిన వారిని చంపుతూ పోయారు. ఈ దాడులకు ప్రతీకారంగా మరోవైపు రైతులు, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ తిరుగుబాటు మొదలైంది. ఈ వాతావరణంలోనే భారత సైన్యం జనరల్ జెఎన్ చౌదరి ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంలోకి అడుగుపెట్టింది. 1947 సెప్టెంబరు 13 న ప్రారంభమైన ఆపరేషన్ మూడు రోజులు పాటు కొనసాగి అదే నెల 17 న ముగిసింది. కేవలం మూడురోజులలోనే నిజాం, రజాకారు బృందాలు లొంగిపోయాయి.

ఆపరేషన్ పోలో

భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని ఒక భాగంగా చేయాలని నిశ్చయించుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాంతో సంప్రదింపులు కొనసాగిస్తూనే యుద్ధ వ్యూహాలు సిద్ధం చేశారు. హైదరాబాద్ సంస్థానంలో మైదానాలు ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు చర్యకు ప్రణాళిక సిద్ధం చేశారు. మేజర్ జనరల్ జయంతోనాథ్ చౌదరి నేతృత్వంలో 36,000 మంది భారత దళాలు హైదరాబాద్‌లోకి ప్రవేశించడానికి సన్నద్ధమయ్యారు. 1948 సెప్టెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లోకి దళాలను కదిలించే మార్గాలను అన్వేషించడానికి, పోలీసు చర్య చేపట్టడానికి పటేల్ భారత సైన్యంతో ఉన్నత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చారు.

# పటేల్ 'ఉక్కు' సంకల్పమే సమైఖ్య భారతావని

(పి.ఐ.బి) హైదరాబాద్

రావణకాష్టంగా మండుతున్న కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వానికి ఏడు దశాబ్ధాలకు పైగా సమయం పట్టింది. ఇదే సమయంలో పూర్వ హైదరాబాద్ సంస్థానం పరిధిలోని ప్రాంతాలు మాత్రం అభివృద్ధి, ఆధునికతలో ముందున్నాయి. హైదరాబాద్ మహానగరం ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకోవడానికి ఉరకలు వేస్తోంది. దీనికంతా స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బర్డోలీ రైతు ఉద్యమ వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పమే కారణం.

నేటి అఖిల భారత నిర్మాణానికి ఆయన పట్టుదలే పునాది. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగం కావడానికి ఆయన ఆపరేషన్ 'పోలో' పేరుతో చేపట్టిన పోలీసు చర్య భారతదేశతచరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. అతి తక్కువ కాలంలో 625 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు. ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్‌గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు వీలినంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది.

గుజరాత్‌లో మారుమూల కుగ్రామంలో జన్మించిన ఆయన రైతు ఉద్యమాన్ని నిర్మించి స్వాతంత్ర సాధన ఉద్యమంలో మహాత్మగాంధీకి కుడి భుజంగా నిలిచారు. స్వాతంత్రం అనంతరం భారతదేశ నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. నేటి అభివృద్ధి, ప్రశాంత జీవనం, స్వేచ్ఛా వాయువులు అనుభవిస్తున్న యువతీ, యువకులకు సర్దార్ పటేల్ సాధించిన విజయాల గురించి తెలియాల్సి ఉంది.రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భారతదేశాన్నిఆక్రమించుకొని ఆది నుంచీ విభజించు పాలించు విధానాన్ని అవలంభించింది. మత ప్రాతిపదికన దేశాన్ని రెండు ముక్కలు చేసింది. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టింది. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్‌లో కలవచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు అని భారతదేశ చివరి వైస్రాయ్ గా పనిచేసిన లార్డ్ లూయిస్ ఎడ్వర్డ్ మౌంట్ బాటెన్ ప్రకటించారు. పైగా సంస్థానాలపై బలప్రయోగం ఉపయోగించకుండా కేవలం చర్చలు ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోవాలని నిబంధన విధించారు.

1947 నాటికి దేశంలో 625 స్వదేశీ సంస్థానాలు ఉన్నాయి. వీటిలో కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ మినహా మిగిలినవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో బేషరుతుగా ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమయ్యాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్, తన విశ్వసనీయ కార్యదర్శి ప్రఖ్యాత ఐసిఎస్ అధికారి వి.పి. మీనన్‌తో కలిసి 1940ల ఆరంభం నుండే సంస్థానాలను భారతీయ యూనియన్‌కు ఒప్పించడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నారు. మెజారిటీ సంస్థానాలు భారత్ యూనియన్‌లో కలవడానికి అంగీకారం తెలిపాయి. కానీ కశ్మీర్, జునాగడ్, హైదరాబాద్ సంస్థానాలు భారత యూనియన్‌లో చేరడానికి అంగీకరించలేదు.

భారత యూనియన్‌కు అంగీకరించని సంస్థానాలలో హైదరాబాద్ సంస్థానం కీలకంగా ఉంది. ప్రధానంగా భౌగోళికంగా దాని పరిధి, స్థానం కారణంగా భారత యూనియన్ సమగ్రత, సార్వభౌమత్వం, రక్షణ రీత్యా ఎంతో కీలకమైనది. హైదరాబాద్ అతిపెద్ద రాచరిక రాష్ట్రం మాత్రమే కాదు. దాని మొత్తం భౌగోళిక ప్రాంతం యునైటెడ్ కింగ్‌డమ్ కంటే పెద్దది. హైదరాబాద్ సంస్థానంలో నేటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్‌వంటి అనేక రాష్ట్రాలు ఉన్నాయి. అప్పుడు హైదరాబాద్‌ను నిజాం అసఫ్ జాహి రాజవంశం యొక్క ఏడవ పాలకుడు నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలించాడు. ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా పేరొందిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తమ సంస్థానానికి సొంత కరెన్సీ, రైల్వే, రేడియో ఇంజనీరింగ్, సైనిక వ్యవస్థలు ఉండటంతో హైదరాబాద్‌ను స్వంతంత్ర రాజ్యంగా నిలబెట్టుకోవాలనుకున్నారు. కొంత కాలం వేచి చూసిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తానని ఏడో నిజామ్ ప్రతిపాదించాడు. కానీ ఇదే సమయంలో నిజాం సంస్థానంలోని రజాకార్లు మతకల్లోలాన్ని సృష్టించి ఆ ప్రాంతంలోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ సమయంలో ఒక సందర్భంలో సర్దార్ పటేల్ భారతదేశంలోని సంస్థానాలలో అత్యంత క్లిష్టమైన సవాలు ఏమిటనే దాని గురించి మాట్లాడుతూ "భారతదేశపు కడుపులో ఒక స్వతంత్ర హైదరాబాద్ క్యాన్సర్‌ను కలిగి ఉంది" అని పేర్కొనట్లు చెప్తారు.

ఏడవ నిజాం ఆగస్టు 15, 1947 న హైదరాబాద్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నాడు. లార్డ్ మౌంట్ బాటన్ 1948 జూన్ లో హెడ్స్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రతిపాదించాడు. ఇది హైదరాబాద్‌కు భారతదేశం క్రింద స్వయంప్రతిపత్తికలిగిన దేశంగా హోదా ఇచ్చింది. నిజాం బ్రిటీష్ కామన్వెల్త్ నేషన్స్ క్రింద పూర్తి స్వాతంత్ర హోదాను కోరుకున్నాడు. నిజాం వ్యూహాలు, ఉద్దేశాలు సర్దార్ పటేల్ గ్రహించారు. అందుకే సర్దార్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి పట్టుదలతో వ్యవహరించారు. ఇదే సమయంలో మరోవైపు ఇక్కడ ఒక సమాంతర ఉద్యమం జరుగుతోంది. నిజాం నుండి స్వేచ్ఛను పొందటానికి సంస్థానంలోని ప్రజలంతా పోరాడుతున్నారు.

భూస్వామ్య, మత అణిచివేతహైదరాబాద్ సంస్థానం పరిధిలోని భూమి నేరుగా నిజాం యాజమాన్యంలో లేదా నిజాం జాగీర్ల ఆధీనంలో ఉంది. వెట్టి చాకిరీ, లైంగిక దాడులు, రైతులపై అక్రమంగా పన్నులు విధించడం తదితర రూపాల్లో దోపిడీ కొనసాగింది. మెజారిటీ ప్రజల భాషను కాదని, బలవంతంగా ఉర్దూ భాషను రద్దడంతో 1920లలో సాంస్కృతికంగా, భాషా పరంగా నిజాం పాలనపై ఉద్యమం మొదలైంది. ఆంధ్ర జనసంఘం రూపంలో తెలుగు భాషా పోరాటం ముందుకొచ్చింది. 1940 ల నాటికి ఆంధ్ర జనసంఘం ఆంధ్ర మహాసభగా రూపాంతరం చెందింది, మరోవైపు కమ్యూనిస్టులు తమ ప్రభావాన్ని చూపడం ప్రారంభించారు. 1946 జూలై నుంచి మొదలై రెండు నెలల కాలంలో 4000 గ్రామాలలో ఉద్యమం వ్యాపించింది. అక్టోబర్ 1946 లో నిజాం ఆంధ్ర మహా సభను నిషేధించింది. 1947 ఆగస్టు %--%15 స్వాతంత్రం, సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనంతో హైదరాబాద్ సంస్థానం పరిధిలో మగ్గుతున్న మెజారిటీ ప్రజలు కూడా భారత యూనియన్‌లో విలీనం కావాలని కోరుకున్నారు.

ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానంలో ఖాసీంరజ్వీ ఆధ్వర్యంలో ఒక పారామిలిటరీ సంస్థను నిజాం ప్రోత్సహించారు. గ్రామాలపై దాడులు చేసి దోచుకోవడం, కనిపించిన వారిని చంపుతూ పోయారు. ఈ దాడులకు ప్రతీకారంగా మరోవైపు రైతులు, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ తిరుగుబాటు మొదలైంది. ఈ వాతావరణంలోనే భారత సైన్యం జనరల్ జెఎన్ చౌదరి ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంలోకి అడుగుపెట్టింది.1947 సెప్టెంబరు 13 న ప్రారంభమైన ఆపరేషన్ మూడు రోజులు పాటు కొనసాగి అదే నెల 17 న ముగిసింది. కేవలం మూడురోజులలోనే నిజాం, రజాకారు బృందాలు లొంగిపోయాయి. ఆపరేషన్ పోలోభారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని ఒక భాగంగా చేయాలని నిశ్చయించుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాంతో సంప్రదింపులు కొనసాగిస్తూనే యుద్ధ వ్యూహాలు సిద్ధం చేశారు.

హైదరాబాద్ సంస్థానంలో మైదానాలు ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు చర్యకు ప్రణాళిక సిద్ధం చేశారు. మేజర్ జనరల్ జయంతోనాథ్ చౌదరి నేతృత్వంలో 36,000 మంది భారత దళాలు హైదరాబాద్‌లోకి ప్రవేశించడానికి సన్నద్ధమయ్యారు. 1948 సెప్టెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లోకి దళాలను కదిలించే మార్గాలను అన్వేషించడానికి, పోలీసు చర్య చేపట్టడానికి పటేల్ భారత సైన్యంతో ఉన్నత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 13 తెల్లవారుజామున, "ఆపరేషన్ పోలో" అనే కోడ్ పేరుతో మేజర్ జనరల్ చౌదరి ఆధ్వర్యంలోని భారత దళాలు హైదరాబాద్‌లోకి వెళ్లడం ప్రారంభించాయి. ముందస్తుగా శక్తి షోలాపూర్-హైదరాబాద్ రహదారి (186 మైళ్ళు), బెజవాడ(ఇప్పుడు విజయవాడ) -హైదరాబాద్ రహదారి (160 మైళ్ళు) వెంట "స్టేట్ ఆఫ్ ది ఆర్ట్" సైనిక పరికరాలతో సంస్థానంలోకి అడుగుపెట్టాయి.

అప్పటివరకూ వివిధ రాజ్యాలు, ఆంగ్లేయులతో రాజీ, లొంగుబాటు ధోరణితో వ్యవహరించిన నిజాం సంస్థానం ఆర్మీ యుద్ధ సన్నద్ధతలో బలహీనంగా ఉంది. భారత ఆర్మీ ఎంతో ముందజలో ఉంది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో దాదాపు 100 గంటల్లో ముగిసింది.

17 సెప్టెంబర్ 1948 న నిజాం కాల్పుల విరమణ ప్రకటించింది. తన అధికారిక రేడియోలో ఈ ప్రకటన ప్రసారం కూడా చేసింది. 1948 సెప్టెంబర్ 18 న, సాయంత్రం 4 గంటలకు అధికారిక లొంగిపోయే కార్యక్రమం జరిగింది.

దీనిలో మేజర్ జనరల్ ఎల్-ఎడ్రూస్ నేతృత్వంలోని హైదరాబాద్ ఆర్మీ భారత సైన్యానికి నాయకత్వం వహిస్తున్న జనరల్ చౌదరికి లొంగిపోయింది. దీని తరువాత సర్దార్ పటేల్, నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇండియన్ యూనియన్‌కు విధేయుడిగా ఉంటానని, సన్నిహిత సహకారంతో పనిచేస్తానని నిజాం హామీ ఇచ్చాడు. భారత ప్రభుత్వం రజాకార్ సంస్థను నిషేధించింది. దాని నాయకుడు ఖాసీంరజ్వీని అరెస్టు చేసింది. అనంతరం కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. అలా 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు పూర్తిస్థాయి స్వేచ్ఛా, స్వాతంత్రాలను పొందారు.

స్వాతంత్రం అనంతరం ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిత్వశాఖ బాధ్యతలు చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వ పటిమ, రాజనీతిజత, వ్యూహ చతురత, ఉక్కు సంకల్పమే నేటి భారతదేశం సంపూర్ణత్వం పొందడానికి కారణమయ్యింది. స్వాతంత్ర సాధనతోపాటు ఆధునిక భారతదేశంగా రూపాంతరం చెందడానికి ఆయన కృషి మరువలేనిది. అక్టోబరు 31న జయంతి సందర్భంగా మరోసారి ఆయన సేవలను స్మరించుకుందాము. సమగ్ర భారత అభివృద్ధికి ప్రతిన తీసుకుందాము.

- ROB, Hyderabad and FOBs of Telangana observed and administered the Rashtriya Ekta Diwas Pledge on the occasion of Birth Anniversary of Sardar Vallabhbhai Patel on 29th October, 2020.







Submitted for your kind perusal.

Thanking you,

Yours faithfully,

Shruti Patil,
Director, ROB,
Hyderabad.